# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 15 | జూన్ | 2024 | పేజీలు : 5






# అధికారులు రారూ... తనిఖీలు చేయరూ..!?

**రెస్టారెంట్స్, హోటల్స్ పై అంత ప్రేమ ఎందుకో..?**

**ప్రజల ప్రాణాలకు రక్షణ ఎవరు..!**

**సిలిండర్ల వినియోగంపై చర్యలెక్కడా..?**

**విచ్చలవిడిగా డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం**

**కమర్షియల్ సిలిండర్ల వినియోగం ఇక కష్టమే..!**

**డొమెస్టిక్ సిలిండర్లపైనే ఆధారం..?**

**సిలిండర్లు సరఫరా చేస్తున్న వారి పై చర్యలు ఉంటాయా..!**

**జిల్లా అధికారులు జర దృష్టి సాధించరూ..!**



2 లో



# అడ్డగోలుగా దోచేస్తాం... ఆపేదేవారు..?

**మేము చెప్పిన రేటుకు కొనల్సిందే..**

**సిండికేట్ గా ఏర్పడిన మాంసపు దుకాణదారులు**

**పేపర్ రేటు పై రూ.40 నుండి రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారా..?**

**మాంసపు ప్రియుల జేబులకు చిల్లు**

**అధికారులు కట్టడి చేస్తారా... గమ్ముగా ఉంటారా..?**

*అశ్వారావుపేట, జూన్ 14, ప్రజాజ్యోతి:*

గత కొంతకాలంగా నియోజకవర్గ కేంద్రంలో మాంసం దుకాణాదారుల వ్యవహార శైలి చర్చంసనీయంగా మారింది. ముఖ్యంగా చికెన్ విక్రయించే మాంసాల దుకాణదారులు నిర్దిష్ట ఖరీదు లేకుండా ఇష్ట రీతిన అధిక ధరలకు అమ్ముతున్నట్లు మాంసప్రియులు గగ్గోలు పెడుతున్నారు. మాంసపు దుకాణాదారులందరూ ఒక యూనిటీగా ఏర్పడి సిండికేట్ల మాదిరి వ్యవహరిస్తు అడ్డగోలుగా తోచేస్తాం మమ్మల్ని ఆపేదెవరు అనే రీతిలో దందా కొనసాగిస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఎవరైనా ఒకరిద్దరూ ఆ యూనిటిలో లేకుండా కనిష్ట ధరకు మాంసం విక్రయిస్తే వారిపై సామూహిక దాడులకు కూడా వెనకాడడం లేదనేది రెండు మూడు రోజులుగా జరుగుతున్న సంఘటనలు చూస్తే తెలుస్తుంది. మేము చెప్పిన రేటుకు కొనాల్సిందే .. అనేలా మాంసపు

మిగతా 2 లో..





# ధరణి పెండింగ్ దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి: సీసీఎల్ నవీన్ మిత్తల్

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 14, ప్రజాజ్యోతి:*

ధరణి పెండింగ్ దరఖాస్తులపై శుక్రవారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట నల్గొండ జిల్లా కలెక్టర్లతో సీసీఎల్ నవీన్ మిత్తల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి? తాజా దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ధరణి సమస్యల సమగ్ర వివరాలను సీసీఎల్ నవీన్ మిత్తల్ కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ధరణి సమస్యల పరిష్కరించేందుకు చేపట్టాల్సిన మార్గాలపై ఆయన తగిన సూచనలు చేశారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నిటిని వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ జిల్లాలో 3851 ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లా యంత్రాంగమంతా పార్లమెంట్ మరియు పట్టభద్రుల ఉప ఎన్నిక ల విధుల్లో నిమగ్నమై ఉన్నందువలన దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల్లో 80 శాతం విచారణలు పూర్తి అయినయని, మిగిలిన 20 శాతం రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. వారం రోజుల్లోగా పూర్తిస్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ నందు అనంతరం కలెక్టర్ ఆర్డీవోలు, తాసిల్దార్లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ దరఖాస్తులన్నిటిని త్వరితగతిన విచారణ జరిపి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. రానున్న వారం రోజుల్లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, డిఆర్ఓ రవీందర్ నాథ్, అన్ని మండలాల తాసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు రారూ.. తనిఖీలు చేయరూ...!

**ఇల్లందు, జూన్ 14, ప్రజాజ్యోతి:**



ప్రస్తుత సమాజంలో మనం చేసే ప్రతి వ్యాపారానికి సంబంధిత శాఖల అధికారుల సహాయ, సహకారాలు ఉంటే అనుకున్న స్థాయిలో ఆర్థికంగా బలోపేతం కావడం ఖాయమనేది ఇల్లందు రెస్టారెంట్స్, హొటల్స్ లలో జరుగుతున్న వ్యవహారానికి నిదర్శనమనే చెప్పొచ్చు. ఇల్లందులోని రెస్టారెంట్స్, హొటల్స్ లను సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇప్పటివరకు తనిఖీలు చేసిన దాఖలాలు మాత్రం కల్పించడం లేదు. దింతో సదరు హొటల్స్, రెస్టారెంట్స్ నిర్వాహకులు ఇష్టానుసారంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పదార్థాలను తయారు చేస్తున్నట్లు సమాచారం. రెస్టారెంట్స్, హొటల్స్ లను సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి సుమారుగా రెండు సంవత్సరాలు అవుతుందని తెలుస్తుంది. రెస్టారెంట్స్, హొటల్స్ లలో నిర్వాహకులు నిర్లక్ష్యంగా క్వాలిటి లేని ఫుడ్, టిఫిన్ తయారు చేసి విక్రయాలు జరిపితే వినియోగదారునికి ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారో తెలియని పరిస్థితి. మరి కొన్ని రెస్టారెంట్స్ లలో రొయ్యలను నిల్వ చేసి వినియోగదారులు కావాలంటే ఫ్రిజ్ లో నుంచి తీసి వండి పెడుతున్నట్లు పక్కా సమాచారం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అసలు స్టాక్ ఉన్న చికెన్, మటన్, ఫ్రాన్స్ (రొయ్యలు), గుడ్లు, మిగిలిన సామాగ్రిని ఏ రోజుకు ఆ రోజు పడవేయాల్సి ఉంటుంది. కానీ రెస్టారెంట్స్, హొటల్స్ ల నిర్వాహకులు మాత్రం మిగిలిన వాటిని ఫ్రీజ్ లో నిల్వ చేసి ఉదయం మొదట వాటినే ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది. వాటి వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం లేకపోలేదని వైద్యులు పేర్కొంటున్నారు. ఇక రెస్టారెంట్స్, హొటల్స్ లలో ఆహార పదార్థాలు తయారు చేసేందుకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను మాత్రం నిబంధనలు తుంగలో తొక్కి కమర్షియల్ సిలిండర్లకు బదులు డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది. ఒక్కో రెస్టారెంట్స్, హొటల్ లలో సుమారుగా 3 నుంచి 5 డొమెస్టిక్ సిలిండర్లు నిల్వ ఉంచుతున్నట్లు సమాచారం. డొమెస్టిక్ సిలిండర్ ధర తక్కువగా ఉండడం, కమర్షియల్ సిలిండర్ ధర ఎక్కువగా ఉండటంతో సదరు రెస్టారెంట్స్, హొటల్స్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతుంది. అసలు సుమారుగా సంవత్సరం పైగా సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారులు రెస్టారెంట్స్, హొటల్ లలో తనిఖీలు చేసిన దాఖలాలు లేవని తెలుస్తుంది. ఇంతలా రెస్టారెంట్స్, హొటల్స్ కు డొమెస్టిక్ సిలిండర్లను గ్యాస్ ఏజెన్సీల నుంచి వస్తున్నాయా లేక గ్యాస్ ఏజెన్సీల వద్ద పని చేస్తున్న సిబ్బంది ఏమైనా సరఫరా చేస్తున్నారా తెలియాల్సి ఉంది. ఎవరు సరఫరా చేసిన కానీ బాధ్యులపై చర్యలు తీసుకోవడం సాధ్యమవుతా అనేది అర్థం కానీ ప్రశ్నలా మిగిలిపోతుంది. రెస్టారెంట్స్, హొటల్స్ నిర్వాహకులు పూర్తిస్థాయిలో డొమెస్టిక్ సిలిండర్లపైనే ఆధారపడాల్సి వస్తుంది. ఈ క్రమంలో కమర్షియల్ సిలిండర్ల అమ్మకాలు పూర్తిగా తగ్గిపోయాయని సమాచారం. దింతో కమర్షియల్ సిలిండర్లపై ప్రభుత్వానికి రావలసిన ఆదాయం భారీగా గండి పడుతుందని సమాచారం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా శాఖ అధికారులు స్పందించి ఇల్లందులోని రెస్టారెంట్స్, హొటల్స్ లలో ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక దాడులు చేస్తే మరెన్నో విషయాలు బహిర్గతం కావడం మాత్రం వాస్తవం. ఆదిశగా అధికారులు చొరవ చూపి రెస్టారెంట్స్, హొటల్స్ నిర్వాహకులకు ఆహార పదార్థాల తయారీ, వాటికీ ఉపయోగించే వస్తువులపై సలహాలు ఇవ్వాలని, అదేవిదంగా మిగిలిన మాంసాహార, శాకాహార నిల్వలు తదితర విషయాలు, గ్యాస్ సిలిండర్ల వినియోగిస్తున్న వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అడ్డగోలుగా దోచేస్తాం..ఆపేదేవారు..?



(మొదటి పేజీ తరువాయి)

దుకాణదారుల వ్యవహార శైలి ఉండడం అధికారులు వారిపై ఎటువంటి చర్యలకు తీసుకోకపోవడంతో మరింత రెచ్చిపోతున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించు కుంటున్నారు

**చికెన్ రేటును ఎలా నిర్ధారిస్తారు..**

ప్రతిరోజు మండల స్థాయి నుంచి నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఉన్న మాంసపు దుకాణదారుల సంఘాలు, పౌల్ట్రీ సంఘాలు రాష్ట్రస్థాయిలో రేటును నిర్ణయించి వాటిని పత్రికలలో ప్రచురిస్తయని అందరికీ తెలిసిన విషయమే కానీ అశ్వారావు పేట నియోజకవర్గ కేంద్రంలో మాత్రం పత్రికలలో వచ్చిన రేటుకు సంబంధం లేకుండా 30 నుంచి 40 రూపాయలు అదనంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకోసం మాంసపు దుకాణదారులు ఒక సిండికేట్ గా ఏర్పడి ఈ దందాకు తెర లేపినట్టు పలువురు ఆరోపిస్తున్నారు.

**వ్యర్థాలతోను ఇబ్బందులేన్నో**

మాంసం దుకాణదారులు మాంసాన్ని విక్రయించగా మిగిలినటువంటి వ్యర్థాలను చేపలకు ఆహారంగా వేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుండి కొందరు ఇక్కడికి వచ్చి వ్యర్థాలను తీసుకెళ్తున్నట్లు సమాచారం.. అలా తీసుకెళ్లే వ్యర్థాలను కొన్ని సమయాలలో ఒకరోజు ,రెండు రోజులు ఉంచాల్సి వస్తే దుకాణాలు రహదారి పక్కన ఉండడంతో విపరీతమైన వాసన వస్తుందని స్థానికులు పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ విషయాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం..

**పేపర్ రేట్ మీద రూ. 10 మాత్రమే అదనంగా అమ్ముతున్నాం.. హేమంత్ మాంసం దుకాణదారుల సంఘం మండల అధ్యక్షుడు**

మాంసం రేటు ప్రతిరోజు మారుతూ ఉంటుందని ఏ రోజు రేటు ప్రకారం చూసి రూ. 10 మాత్రమే అదనంగా అమ్ముతున్నట్లు మాంసం దుకాణం దుకాణదారుల సంఘం మండల అధ్యక్షుడు హేమంత్ తెలిపారు. కోళ్లు తరుగు పోతుందని అందు వలన ఆదనంగా అమ్మవలసిన అవసరం వస్తుందన్నారు. దుకాణాలు అద్దెకు తీసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నామని, ఖర్చులు కూడా బాగా పెరిగాయని అంతేగాని వినియోగదారులను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశం తమకు లేదన్నారు.

**పశు సంవర్ధక శాఖకు లిఖితపూర్వకంగా లేఖ రాస్తాం... హరికృష్ణ.. పంచాయతీ కార్యదర్శి**

గత కొద్దిరోజులుగా మాంసపు దుకాణాదారుల విషయంలో జరుగుతున్న పరిణామాలు తమ దృష్టికి వచ్చాయని మాంసం నాణ్యతను పరిశీలించటం, సమగ్ర విషయాలపై పశు సంవర్ధక శాఖకు లిఖితపూర్వకంగా లేఖ రాస్తామని గ్రామ పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ తెలిపారు. కోళ్ల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అలానే కోళ్ల వ్యర్థాలను నిలువచేసి, దుర్వాసన వచ్చేలా దుకాణదారులు వ్యవహరిస్తే వారి లైసెన్సు రద్దు చేసేందుకు కూడా వెనకడమన్నారు. మాంసం నిర్దిష్ట రేటును నిర్ణయించటం, వంటి అంశాలు తమ పరిధిలోవి కావని అయినప్పటికీ వినియోగదారులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.



# నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణి

**దుమ్ముగూడెం,జూన్ 14,ప్రజా జ్యోతి**

దుమ్ముగూడెం మండలం పెద్ద బండి రేవు గ్రామానికి చెందిన అంగవైకల్యం తో బాధ పడుతున్న సోయాం. రాము అనే నిరుపేద కుటుంబనికి 25కేజీ లు బియ్యం. బట్టలు , కూరగాయలు , నిత్యావసర వస్తువులు పంపిణి చేసిన భద్రాచలం నియోజక వర్గం కాంగ్రేసు సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకట రమణ రెడ్డి .స్తానికలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలను అరికట్టాలని, కొత్త రుణాలు ఇవ్వాలని కోరుతూ ఏవోకి వినతి పత్రం






**బూర్గంపహాడ్, జూన్ 14, ప్రజాజ్యోతి**

నకిలీ విత్తనాలను అరికట్టాలని అమ్ము తున్న వ్యాపారులపై పిడి యాక్ట్ కేసు లు నమోదు చేయాలని,పాత రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బూర్గంపాడు అగ్రికల్చ ర్ ఆఫీసర్ ఏవో శంకర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఏ ఓ స్పందిస్తూ ప్రతి రైతు ఎక్కడ కోన్నా రిసిప్ట్ తీసుకో వాలని,లేదా అగ్రికల్చర్ ఆఫీసర్ నీ సంప్రదించాలని అన్నారు. అనం తరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వ రరావు,అఖిలభారత రైతుకుల సం ఘం ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధి కారి జక్కుల రాంబాబు మాట్లాడుతూ కాలం నెత్తికొచ్చిన ఈ రాష్ట్ర ప్రభుత్వం పంట ప్రణాళిక ప్రకటించలేదని ఇది ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి అని వారు అన్నారు. పంట ప్రణాళిక ప్రకటించ పోవడంతో ఏ పంట లేయాలో అర్దం పరిస్థితిలో రైతులు ఉన్నారు. 60 లక్షల ఎకరాలకు కోటి 20 లక్షల విత్తనాల ప్యాకెట్స్ అవసరం కాగా వాటిలో సగం కూడా ఈ రాష్ట్ర ప్రభు త్వం దగ్గర నిలువ లేవని దీనితో నకి లీల మార్కెట్ పెరిగిపోయి రైతుల నిమోసంచేస్తున్నారనివారుఅన్నారు. దీనితో అన్ని తాకట్టు పెట్టుకొని వ్యవ సాయమే ప్రధానంగా బ్రతుకుతున్న రైతు నకిలీ విత్తనాలతో మందులతో మోసపోతూనే ఉన్నాడని వారన్నారు. వ్యవసాయానికి సగటున ఎకరాకు 51 కేజీల ఎరువులు వాడాల్సి ఉండ గా తెలంగాణలో 182 కేజీలు వాడు తున్నారంటే ఎన్ని మందులు వాడుతు న్నారు అర్థం చేసుకోవాలి. నకిలీ మందుల ప్రభావం ఎంత పెరిగిందో అర్థమవుతుంది. స్కేల్ ఆఫ్ పేమెంట్ ప్రకారం 18% బ్యాంకర్లు రైతులకు లోన్లు ఇవ్వాల్సి ఉండగా 10% మాత్రమే ఇస్తున్నారు,ఎస్సీ ఎస్టీ 15% చిన్న చిన్న కార్లకు రైతులకు 3% పం ట రుణాలు ఇవ్వాలని బ్యాంకుల చట్టాలు చెబుతున్నప్పటికీ బ్యాంకర్లు కూడా రైతులకు సహకరించేపరిస్థి తిలోలేదన వారన్నారు. వ్యాపారాలకు పెట్టుబడు లకు మాత్రమే రైతులకు సహాయం చేసే పరిస్థితి లేదని వారు అన్నారు. ఈ రాష్ట్రంలో 20 లక్షల క్వింటాల విత్తనాల అవసరమైతే 1,95 క్వింటా ల విత్తనాలను మాత్రమే ఈ ప్రభు త్వం సరఫరా చేస్తుంది దీని తో రైతుల నాడీ తెలిసిన వ్యాపారస్తులు నకిలీ విత్తనాలను తయారుచేసి పోటీ మార్కెట్లో రైతుల్ని మోసం చేస్తున్నారని వారన్నారు ఏమీ తెలియని రైతులు వ్యాపారస్తుల మాయమాటలతో మోసపోతు న్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి కఠిన చర్యలు తీసుకో వా టలని వారన్నారు. ప్రభుత్వం రైతుల కు పాత రుణాలు రద్దుచేసి కొత్త రుణా లు ఇవ్వాలని,నకిలీ విత్త నాలు అరిక ట్టాలని,అన్ని దేశాల మా దిరి గానే మనదేశంలో కూడా వ్యవసా యం చేసే రైతులని ప్రోత్సహించే పథ కా లను తీసుకురావాలని, రైతు లకు సబ్సిడీ ఇవ్వాలని పంటకు బీమా పథ కం వర్తింపజేయాలని, బిటి–3 విత్త నాలను ని షేధం చేయాలని, ప్రభు త్వమే రైతులందరికీ విత్తనా లను ఎరు వులను సరఫరా చేయా లని,సన్న దొ డ్డు ధాన్యానికి బోనస్ ఇవ్వాలని భూ సార పరీక్షలు చేయా లని వారు అన్నా రు. డివిజన్ నాయకులు వైయ స్ రెడ్డి, వీరమల్ల ఉమా,ముత్యాల సత్య నారా యణ,ఎం వెంకటేశ్వర్లు, రామకృష్ణ,వీరన్న,భద్రు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో అద్భుతం సృష్టించారు

**- పవన్ కళ్యాణ్ అంటేనే భరోసా, భద్రత, మున్నూరు కాపు సంఘం నాయకులు**

**- పవన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వేళ అమ్మా సేవాసదనంలో అన్నదానం**



**అశ్వారావుపేట,జూన్14, ప్రజాజ్యోతి:**

పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్, ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయ డంతో అశ్వారావుపేట మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నియో జకవర్గం కేంద్రంలోని అమ్మ సేవాసదనంలోని అనాధలకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ యు వి ఎస్ ప్రకాష్ రావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో అద్భుతం సృష్టించారని, మరింత ఉన్నత శిఖరాలకు ఆయన చేరుకోవాలని ఆకాంక్షించారు. మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి తాడేపల్లి రవి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అంటేనే భరోసా... భద్రత అనే నానుడి ప్రజల్లో ఉందని అది నిజం చేసేందుకు పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేసు న్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు పవన్ కళ్యాణ్ అనుక్షణం పరితపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకు లు చిన్నంశెట్టి సత్యనారాయణ, కురిసెట్టి నాగబాబు నాయుడు, కొట్టే శ్రీనివాస రావు, వాస ఏసుబాబు, కట్టా శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ డేగల రామచంద్రరావు, దండబత్తుల నరేష్,చిక్కం గోపాలకృష్ణ, తోట దురా రావు, తిరుమల శెట్టి అప్పారావు, కొల్లు రమేష్, మాసబత్తుల శ్రీను, పసుపులేటి ఫణీంద్ర, తరిగొప్పుల సూర్యనారాయణ ,నరాల శ్రీనివాసరావు, కోట బాలు, బండి సురేష్, బసవ రవి, ఆశ్రమ నిర్వాహకులు పసుపులేటి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# కూలీల ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన లారీ

**- ఇద్దరు మృతి 15 మందికి గాయాలు**







**అశ్వారావుపేట, జూన్ 14, ప్రజాజ్యోతి:**

పొట్టకూటికోసం కూలీ కి వచ్చిన ఇద్దరినీ మృత్యువు లారీ రూపంలో కబ లించింది... వివరాల్లోకి వెళితే మండలంలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన 16 మంది కూలీలు నర్సరీలో మొక్కలను తరలించేందుకు అశ్వారా వుపేటకు కూలీ పనికి వచ్చారు. ఈ క్రమంలో నర్సరీలో మొక్కలనీ ట్రాక్టర్ పై లోడ్ చేసు కొని నారంవారిగూడెంలోని మరో నర్సరీలో దిగుమతి చేసేందుకు వెళ్తున్న క్రమంలో రాజమండ్రి వైపు నుండి ఖమ్మం వైపు వెళుతున్న లారీ మొక్కలతో వెళు తున్న కూలీల ట్రాక్టర్లను బలంగా ఢీకొట్టడంతో బత్తుల దుర్గయ్య, ఒంటిపులి వెంకటలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. మరో 14మందికి తీవ్ర గాయా లయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి బాధితులను అశ్వారావుపేట సామా జిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యం అందించిన డాక్టర్ లు నలుగురు పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. కూలీలు ట్రాక్టర్ ప్రమాదానికి గురైన విషయం తెలు సుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి బాధితులను పరామర్శించి అండగా ఉంటారని ధైర్యం చెప్పారు గాయపడిన వారందరికీ మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ విజయకుమార్ కు సూచించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# వైద్య ఖర్చుల కొరకు నేస్తం ట్రస్ట్ ఆర్థిక సాయం



**బూర్గంపహాడ్, జూన్ 14, ప్రజాజ్యోతి**

మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సారపాక గ్రామం,ముత్యాలమ్మ పేట కు చెందిన మందపాటి వెంకట రెడ్డి కి రూ 8000/– అర్దిక సహాయం అందించడం జరిగింది. ఇతను నమస్తే తెలంగాణదినపత్రికవిలేఖరిగాపనిచేస్తున్నాడు. గత 10 రోజుల క్రితం షుగర్ లెవెల్స్ పూర్తిగా పెరిగిపోయి తీవ్ర అనారోగ్యంతో వుండగా హాస్పిటల్ కి వెళ్ళడం జరిగింది . వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి గుండె , యూరిక్ యాసిడ్ సమస్య ఉందని చెప్పడం జరిగింది. పేద కుటుంబం కావడంతో కనీసం సరైన మందులు వాడటానికి కూడా ఆర్థిక స్థోమత లేకపోవడం తో దాతలు సహాయం చేయగలరని వేడుకుంటున్నారు. ఈ విషయం నేస్తం ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 8,000/– ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సంద ర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండా రెడ్డి మాట్లాడుతూ వెంకటరెడ్డి చిన్న తనం లో కుడి కాలుకు పొలియో రావడం జరిగింది. తన కుటుంబం కు ఆస రాగా వుండాలని జర్నలిజం పై వున్నా మక్కువతో పత్రిక విలేఖరి గా పనిచేస్తూ కుటుంబం కు తన వంతు సహాయం గా వుండేవాడు. బూర్గంపహాడ్ మండ లం లోనే కాకుండా నియోజకవర్గ స్థాయిలో సీనియర్ రిపోర్టర్ గా మంచి వ్యక్తిగా పేరు,గుర్తింపు పొందినారు. సమాజంలో చెడు ను ప్రశ్నించి,మంచి ని చూపించే వెంకటరెడ్డి అనారోగ్యం కారణంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిసి సహాయం చేయడం మా నేస్తం ట్రస్ట్ బాధ్యత గా భావిం చి తమ వంతుగా చిన్న ఆర్థిక సహాయం అందించడం జరిగిందని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి ,సభ్యులు సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండా రెడ్డి ,సంకా సురేష్, డి బాల నారాయణరెడ్డి, అవుల నాగార్జున పాల్గొన్నారు.

# కార్మికులకు రూ. 26 వేలకు కనీస వేతనం ఇవ్వాలి



**టేకులపల్లి, జూన్ 14, ప్రజాజ్యోతి:**

కాంట్రాక్టు కార్మికులకు రూ. 26 వేల కనీస వేతనాలు ఇవ్వాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎస్.కె యాకూబ్ షావలి డిమాండ్ చేశారు. శుక్రవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య, టేకులపల్లి ఏరియా 4వ మహాసభ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కోట్ల రూపా యల లాభాలు వస్తున్నాయని, ఈ లాభాలకు కారుకులైన కాంటాక్ట్ కార్మికులు కనీస వేతనాలు అమలు చేయలేదన్నారు. కెఓసి 2003లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు బొగ్గు టిప్పర్ల ద్వారా నవభారత్, కేటీపీఎస్, బిపిఎల్, ఇల్లందు, డంపింగ్ చేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు, పిఎఫ్ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం పిఎఫ్ కోడ్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ లకు కన్వీనియన్స్ డ్రైవర్లకు అమలు చేస్తామని సర్క్యులర్ జారీ చేసి నేటి వరకు బొగ్గు టిప్పర్ డ్రైవర్లకు అమలు చేయలేదు. కన్వీనెంట్స్ డ్రైవర్లకు మాత్రం చేస్తుందన్నారు. కనీస వేతనాలు పిఎఫ్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి, గ్రామపం చాయతీ, భగీరథ తదితర రంగాల కార్మికులలో పనిచేసే కార్మికులకు పర్మినెం ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరిం చారు. ఈ సమావేశంలో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, ఏనుటి నాగయ్య, వాంకుడోత్ నరేష్, జరపుల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ భూములపై అవగాహన

టేకులపల్లి, జూన్ 14, ప్రజాజ్యోతి: ఆర్ఎస్ఆర్ భూముల సాగుపై ఫారెస్టు రేంజర్ ముక్తార్ హుస్సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని బోడు గ్రామ పంచాయితీ పరిధిలో బోడు, కొత్తగూడెంలో ఫారెస్టు భూములపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఫారెస్టు భూములలో చెట్లను నరకవద్దని, కొత్తగా ఫారెస్టు భూములను సాగు చేయవద్దని సూచించారు, అనుమతి లేకుండా బోర్లు, విద్యుత్ వినియోగించవద్దని కోరారు. బోర్లు వేసిన సోలార్ విద్యుత్ ఉపయోగించాలని సూచించారు. ఫారెస్టు భూములలో పర్యావరణానికి ఆటంకం కలిగించే ఎలాంటి చర్యలు చేసిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ ఓలు బి.శ్రీనివాస్, దేవసింగ్, ఎఫ్బీవోలు హతిరామ్, నాగేష్, రాంసింగ్, మోహన్, గాంధీ, సిబ్బంది మల్లయ్య, నరేష్, రామయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 323 వాహనాలకు వేలంపాట

కొత్తగూడెం, జూన్ 14, ప్రజాజ్యోతి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన మరియు అన్ క్లెయిమ్డ్ గా నిర్ధారించబడిన 323 వాహనాలను ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తారీఖున వేలంపాట నిర్వహించనున్నట్లు ఎంటిఓ ఓ. సుధాకర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో సీజ్ చేసిన, వదిలివేయబడిన వాహనాలను వాటి యజ మానులు తిరిగి పొందకపోవడంతో ఇట్టి వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఉంచడమైనదని తెలిపారు. ఇందులో 306 ద్విచక్రవాహ నాలు, 17 ఆటో/కార్లు మొత్తం 323 వాహనాలు ఉన్నాయని పోలీస్ శాఖకు సంబంధించి కాలం చెల్లిన టైర్లు, బ్యాటరీలు మరియు స్పేర్ పార్ట్స్ నకు ఈనెల 27వ తారీఖున ఉదయం 10 గంటల నుండి వేలంపాట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేలం వేయనున్నట్లు ఎంటిఓ తెలియజేసారు. వేలం పాటలో పాల్గొనడానికి ఆసక్తి కలవారు 8712682145 నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జన్మదిన వేడుకలు

దమ్మపేట, జూన్ 14, ప్రజాజ్యోతి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే అయినటువంటి కూనంనేని సాంబశివరావు జన్మదిన వేడుకలు శుక్రవారం దమ్మపేట మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి అయినటువంటి యార్లగడ్డ మణికంఠ మాట్లాడుతూ కూనంనేని సాంబశివరావు జన్మదిన వేడుకలు మండలంలో నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉంది అని ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలి అని మనమందరం కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి ఉండాలి అని అన్నారు. పార్టీలో విద్యార్థి నాయకుడు నుండి ఎమ్మెల్యే గా ఎదిగారు అంటే ఆయన ఏ విధంగా ప్రజల కోసం పోరాడారో ఆ పోరాట స్ఫూర్తితో మనమందరం కూడా పార్టీ కోసం ప్రజల కోసం పోరాడాలి అని . ఆయన జీవితం మన లాంటి సామాన్య కార్యకర్తలకు దిశానిర్దేశమ్ లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పురోగమన ఆధునిక భారతం మార్క్సిజంతోనే సాధ్యం

- సామాజిక రుగ్మతలు పారద్రోలే బాధ్యత కమ్యూనిస్టులదే
- సమ సమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుదాం
- మతోన్మాదపు విష భావజాలం నుండి దేశాన్ని కాపాడుకోవాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని , ప్రొ.ఖాసీం







కొత్తగూడెం, జూన్ 14, ప్రజాజ్యోతి: దేశంలో నానాటికీ గతి తప్పుతున్న, మితిమీరిన పరిస్థితులు గాడిలో పడాలన్నా, పురోగమన ఆధునిక భారతాన్ని చూడాలన్నా మార్క్సిజ సిద్ధాంతం ఒక్కటే దిక్కని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ కేంద్రంగా రెండు రోజుల పాటు జరుగుతున్న సిపిఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగుతులను ఆయన మొదటి రోజైన శుక్రవారం సిపిఐ జెండా ఎగురవేసి ప్రారంభించి ప్రసంగించారు. మానవునికి మెరుగైన జీవన విధానాన్ని అందించగలిగేది మార్క్సిజం మాత్రమే అని, సామాజిక ఆర్థిక అసమానతలను రూపుమాపి సమ సమాజ స్థాపన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక భావాలను, ప్రజల సాంఘీక సమానత్వం, సాంస్కృతిక జీవవైవిద్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కమ్యూనిస్టులమైన మనపై ఉందన్నారు. శతాబ్దపు విప్లవోధ్యమంలో అనేక ఎత్తు పల్లాలలను కమ్యూనిస్టు పార్టీ చవి చూసిందని, ఆ నాటి నుండి నేటి వరకు పీడిత తాడిత ప్రజలకు అండగా ఎర్ర జెండా నిరంతరం ఎగురుతూనే ఉందన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా, పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలను ఏకం చేసి ప్రభుత్వాల ధ్వందనీతిని ఎండగడుతూ ముందుకు సాగడమే కమ్యూనిస్టు నిజమై సిద్ధాంతం అన్నారు. మతం, కులం, వర్గ, వర్ణ పేరుతో భారతదేశ సామాజిక వ్యవస్థ గతి తప్పిందని, దానిని గాడిలో పెట్టి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు పనిచేయాలన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రజలపై పెత్తనం చెలాయిస్తోందని, వ్యక్తిపూజ పెరిగిందని, సిద్ధాంతాలను ప్రక్కనబెట్టి స్వార్థపూరిత రాజకీయ వ్యవస్థను తయారు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితులను శాస్త్రీయపద్దతుల్లో ఎదుర్కోవాలని, ఇందుకోసం కమ్యూనిస్టులు అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారిని చైతన్య పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో మతం పేరిట రాజకీయ రాజ్యం ఏర్పడిందని, మతోన్మాదులు చేతుల్లో భారతదేశం కీలుబొమ్మగా మారిపోయిందని, ప్రజా శ్రేయస్సు, మౌళిక వనరుల కల్పన కంటే గుళ్లు గోపురాలకు ప్రాధాన్యత ఇస్తు ప్రజల మెదళ్లను కాషాయమయం చేస్తున్నారని, అది కాదని వాదించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ మానప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాజకీయ శిక్షణా తరగతుల ద్వారా చైతన్యవంతులై పురోగమించాలన్నారు. ప్రొఫెసర్ ఖాసిం మాట్లాడుతూ విషభావాజాలాన్ని సమాజంలో చొప్పిస్తున్నారని, దానిని దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాశ్చాత్య దేశాల్లో ఎక్కడా కులం, మతం వ్యవస్థ కనిపించదని, కేవలం ఒక్క భారతం దేశంలోనే ఈ దుస్థితి ఉందన్నారు. అక్కడ మనుష్యులంతే సమానమే అని, కానీ ఇక్కడ కులం, మతం, వర్గం, వర్ణం అంటూ తప్పుడు పద్దతులను బలవంతంగా రుద్ది కొందరు స్వార్థపూరిత మతవాదులు పబ్బం గడుపుకుంటున్నారని చెప్పారు. మనువాద ప్రభావం దేశభవిష్యత్కు అత్యంత ప్రమాద కరమని, మతం పేరుతో ఏర్పడిన శక్తులు పెట్టుబడి దారీ వర్గాన్ని పెంచి పోషిస్తూ అధికారమే లక్ష్యంగా వ్యవస్థను నాశనం చేస్తున్నారన్నారు. మతం కేవలం మానవుల సృష్టే అని, భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపించబడిన తర్వాత ఇక్కడి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, సమాజంలో అనేకమైన రుగ్మతలను ఆ నాటి పార్టీ చర్చించిందని, దీనిపై సరైన పద్దతిలో ముందుకు సాగాలని నిర్ణయించి 1988వ సం.లో మొదటి సారిగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా కులంపై చర్చ జరిపిందని స్పష్టం చేశారు. వెట్టిచాకిరీకి గురవుతున్న సామాజిక వర్గాన్ని గుర్తించి వారిని చైతన్య పరిచేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు శ్రీకారం చుట్టిందన్నారు. ఎస్సి,ఎస్టి,బిసి, మైనార్టీలు ఏకమైన నాడే, మత వ్యవస్థ నిర్మూలన జరిగిన నాడే సరైన సమా జం ఏర్పడు తుందని, ఇందు కోసం మేధావులు, యువకులు, విద్యావం తులు, కమ్యూ నిస్టులు ముక్తకంఠంతో ముందుకు సాగాల్సిన అవస రం ఉందని చెప్పా రు. శిక్షణ తరగతు ల్లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు నూతన సవా ళ్లు- పార్టీ నిర్మాణంపై మాట్లాడగా నూతన లేబర్ కోడ్లపై ఎం.డీ. యూసఫ్, భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రపై ప్రొ. యుగల్ రాయలు మాట్లాడారు. నరాటిప్రసాద్ ప్రిన్సి పల్గా వ్యవహరించిన తొలిరోజు శిక్షణా తరగతుల్లో సిపిఐ జిల్లా కార్య దర్శి సాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అ-యోధ్య, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వ నాథం, మున్నా లక్ష్మీ కుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ఓ సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, చలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్ర కుమార్, దేవ రకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు వీశం శెట్టి పూర్ణచంద్రరావు, అడుమిల్లి సాయి బాబా, గుండెపిన్ని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్లో జరిగే ఆత్మగౌరవ కవాత్ జయప్రదం చెయ్యండి

భద్రాచలం, జూన్ 14, ప్రజా జ్యోతి స్థానిక ఆదర్శ్ నగర్ కాలనీ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎంఎస్ అనుబంధ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్ పాల్గొని మాట్లాడుతూ...... జులై 7న ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ లో నిర్వహించబోతున్న ఆత్మగౌరవ కవాతుని జయప్రదం చేసేందుకై ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎంఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు వ్యక్తిగత బాధ్యత తీసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా నూతన కమిటీల నిర్మాణాన్ని గ్రామ, మండల, వార్డు, కాలనీపరిధిలో మనకున్న వివిధ విభాగాలకు నూతన కమిటీలు ఈనెల 21 వరకు నిర్మాణం చేపట్టాలని,ఈనెల 22న గ్రామం ,వార్డు, కాలనీ పరిధిలో సన్నహక కవాతులు నిర్వహించాలని,ఈనెల 23 నుండి ఈ నెల 30 వరకు పట్టణ,మండల కమిటీలను పూర్తి నిర్మాణం చేపట్టాలని,జులై 1న పట్టణ,మండల సన్నహక కవాతులు నిర్వహించాని,ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం ఎస్ ఎఫ్, ఎం ఏ ఎఫ్, ఎం ఎల్ ఎఫ్, ఎం ఎం ఎస్, ఎం జె ఎఫ్, ఎం కె ఎం లతో బాటు మనకున్న అన్ని విభాగాలకు జులై 3న పూర్తిస్థాయి జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని,జులై 5న అన్ని జిల్లా కేంద్రాల్లో కనీసం 2KMల వరకు తగ్గకుండా జిల్లా కేంద్రంలో అత్యంత ప్రధాన కూడలిలో అన్ని విభాగాలకు చెందిన వేలాది మందితో సన్నాహక కవాతులు నిర్వహించాలని. జులై 6న ప్రతి గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరణలు చేయాలని. ఇప్పటివరకు జెండా ఆవిష్కరణలు చేయని గ్రామాల్లో వెంటనే నూతనంగా జెండా దిమ్మెలు వేసుకొని జెండా ఆవిష్కరణ జరపాలని, అందుకోసం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎంఎస్ నాయకత్వం ప్రతి గ్రామంలో పర్యటించాలని, జూలై 7 న ఛలో వరంగల్ కి మన ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో డ్రెస్ కోడ్ తో వరంగల్ కు తరలి రావాలని,క్రమశిక్షణతో ఆత్మగౌరవ కవాతును నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్యఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత మహాజన్, జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క మహాజన్, కంచర్ల కుమారి మహాజన్, మాదిగ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె సుహాసిని మాదిగ, జిల్లా ఉపాధ్యక్షురాలు వేల్పుల సూర్యవాణి మాదిగ, కార్యదర్శి కొప్పుల నాగమణి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోట ప్రభాకర్ మాదిగ, పట్టణ ఉపాధ్యక్షులు పింగిలి నాగరాజు మాదిగ, బచ్చలకూరి జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ కారం సుధీర్ జన్మదిన వేడుకలు







**ములకలపల్లి, జూన్ 14, ప్రజాజ్యోతి:** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సీతాయిగూడెం మాజీ సర్పంచ్ కారం సుధీర్ జన్మదిన వేడుకలను మండలంలోని ఉమ్మడి జగన్నాథపురం పంచాయితీ వ్యాప్తంగా సుధీర్ అనుచరులు, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జగన్నాథపురం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన వేడుకలలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గోని, సుధీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు అనుమాల సత్యనారాయణ, అడపా నాగేశ్వర రావు, అనుమాల నరసింహా రావు, కొప్పుల రాంబాబు, పిడియాల బుజ్జి బాబు, కోరంపల్లి చెన్నారావు, గుంపుల రవితేజ, గాదెగొని జగదీష్, గుంట్రూ సాయి, సయ్యద్ సర్దార్, గౌస్ పాషా, అజీజ్, కో అప్షన్ సభ్యులు, షేక్ జబ్బార్, కౌలురి ప్రసాద్, కటారపు వెంకట్రావు, సలీం, మడకం శ్రీను, కొవ్వకుల గిరిబాబు, వెలకం వెంకటేష్, షబ్బీర్, బీఆర్ఎస్ నాయకులు తాండ్ర లక్ష్మణ్ రావు, బొంతు నందు చౌదరి పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

# మండలానికి పర్మనెంట్ ఏవోను నియమించాలి

## - సమయం పాటించని ఏఈఓ లపై చర్యలు తీసుకోవాలి

## - తంబర్ల నరసింహారావు



**జూలూరుపాడు, జూన్ 14, ప్రజాజ్యోతి:** జూలూరుపాడు మండలంలో పర్మినెంట్ ఏవో లేక రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు తంబళ్ల నరసింహారావు అన్నారు. ఇన్చార్జిను నిర్మించగా వారు వారి విధులను నిర్వహించి జూలూరు పాడుకు మండలానికి ఇన్చార్జిగా వచ్చి ఇక్కడ కూడా నిధులు నిర్వహించాలి అంటే వారికి ఇబ్బంది అవుతుంది అదేవిధంగా రైతులకు సరైన సమయంలో ఏవో అందుబాటులో లేక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కావున జూలూరుపాడు మండలానికి తక్షణమే పెర్మనెంట్ ఏవో ను నియమించాలి అంటూ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఏడిఏ రమేష్ కి బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలో పర్మినెంట్ ఏవో లేక రైతులు విపత్తు సమయములలో ఇబ్బందులకు గురి అవుతున్నారని, మరియు పంటలపై అవగాహన సదస్సు, వివిధ పంటలపై తెగుళ్లు, ఎరువుల కొనుగోళ్లలో రైతన్నలు జాగ్రత్తలు చెప్పేవారు లేక నష్టపోతున్నారని. కొన్ని కంపెనీల అసత్యపు ప్రచారాలతో మోసపోన్నారు అని, నాసిరకం ఉత్పత్తులపై గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలే కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరియు ఏఈఓ సమయం పాటించాలని, సమయానికి రాని ఏఈఓ లను చర్యలు. తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట దేవయ్య , సేవ్య తదితరులు పాల్గొన్నారు .

# సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ఇల్లందు, జూన్ 14, ప్రజాజ్యోతి:** ఇల్లందు సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బత్తుల సత్యనారాయణ ను శుక్రవారం మాజీ టిపిసిసి సభ్యుడు ఎస్. కె. జానీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పోశం వెంకటేశ్వర్లు, ఐఎన్టియూసి నాయకుడు గోచికొండ సత్యనారాయణ, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, మాజీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు మారగాని శ్రీనివాస్, ఇల్లందు నియో జకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసెండెంట్ సాంబ మహేష్, కాంగ్రెస్ నేతలు అన్వర్, రాజురి మంజుల, సిరాజ్, ఆముదాల శ్రీనివాస్, కొమరయ్య పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసం



**ఇల్లందు, జూన్ 14, ప్రజాజ్యోతి:** మండలంలోని 21 పిట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యా శాఖ అధికారి పిల్లి శ్రీనివాసరావు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో వారి పిల్లలను చేర్పించాలని కోరారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి పూనెం సురేందర్, క్లస్టర్ హెచ్ యం యాదమ్మ, పాఠశాల హెచ్ యం. రమేష్, కృష్ణకుమారి, టీచర్లు, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రాలో యాదవులకు మంత్రి పదవులు ఇవ్వడం పై హర్షం



**బూర్గంపహాడ్, జూన్ 14, ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో యాదవ సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించిన ఎన్ డి ఏ కూటమికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు టిఎన్టియుసి రాష్ట్ర కార్య నిర్వాహక ఉపాధ్యక్షులు గల్లా నాగభూషయ్య హర్షం వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ని యాదవులు రాజకీయంగా ఉన్నత స్థానాల లో అధిరోహిస్తున్న సందర్భంగా శుక్రవారం అయినా ఓ ప్రకటన విడుదల చేశారు. కొలుసు పార్థసారథి యాదవ్ నూజివీడు ఎమ్మె ల్యే ,సవిత యాదవ్ పెనుగొండ కి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం కి మంత్రు లుగా ప్రాతినిధ్యం కల్పించి నందుకు ఎన్డీఏ కూటమికి కృతజ్ఞతలు తెలియజే శారు. అలాగే ఇటీవల ఆంధ్రాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గాజువాక నియోజకవర్గం నుండి రాష్ట్రంలోని అత్యధికంగా 95 వేల మెజారిటీతో గెలుపొందిన పల్లా శ్రీనివాస్ యాదవ్ కి తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా నియమించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రాలో యాదవుల పట్ల చూపిస్తున్న ఆదర అభిమానాలకు ప్రాముఖ్యతకు తెలుగు రాష్ట్రాలలో ఉన్న సమస్త యాదవులందరూ తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

# గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి

## - ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి



**భద్రాచలం, జూన్ 14, ప్రజాజ్యోతి** 2024 – 25 విద్యా సంవత్సరం నకు గాను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల (బాలురు) డిగ్రీ కళాశాల మణుగూరు, మిట్టగూడెం యందు ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు స్పాట్ అడ్మిషన్ల దరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల నుంచి ధృవీకరణ పత్రాలు నేరుగా కళాశాలలో సమర్పించాలని ఆయన అన్నారు. పైన తెలిపిన విధంగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తదుపరి మెరిట్ జాబితా ఈనెల 25వ తేదీ నాడు ప్రకటించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఇతర వివరాల కొరకు 7901097698, 7989243996 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

# అంగన్ వాడి పాఠశాలలో అక్షరాభ్యాసం



**టేకులపల్లి, జూన్ 14, ప్రజాజ్యోతి:** మండలంలోని బర్లగూడెం, కొప్పురాయి, మొక్కంపాడు గ్రామపంచాయతీలలో శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ ముత్తయ్య సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్య బోధనలకు సకల సౌకర్యాలు ఉన్న ప్రతి ఒక్కరూ అంగన్వాడి సెంటర్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయి స్వాధీనం

## - ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**ములకలపల్లి, జూన్ 14, ప్రజాజ్యోతి:** మండలం లో అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోన్నారు. ములకలపల్లి రాజమౌళి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని శివాలయం ఎదురుగా వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఆటోలో గంజాయి ఉన్నట్లు గుర్తించి, ఆటో లో ఉన్న సుమారు లక్ష విలువ గల, 5.కేజీల 800 గ్రాముల గంజాయి ని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. సదరు అక్రమంగా గంజాయి తరలిస్తున్న సదరు వ్యక్తుల పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా మండలం లో పెద్ద ఎత్తున గంజాయి పట్టుబడం చర్చానీయామసమైంది. పట్టుబడపట్టుబడిన వారిని విచారిస్తే గంజాయి స్మగ్లింగ్ లో మండలంలోని మరికొంతమంది యువకులు పేర్లు బయటికి వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వినిపిస్తున్నాయి.